# లక్ష్మీ, సరస్వతులు ::

రచన :
శ్రీ తి_త్తి బాజ్జీ.

క్లాలేజీల్లోని చదువు ఎందుకు పనికి వస్తున్నట్టు—?

మగవాళ్ళు ఆఫీసులలో గుమాస్తాలు కావడం, ఆడ వాళ్ళు ఇళ్ళల్లో వంటగత్తెలుగా నూరటానికేగా! కాదం టారు నేటి యువకులు ఊ....కొడతారు పెద్దలు. కాని వాళ్ళే నేరుగా ఇంటికి వెళ్ళి "ఇంకా వంట కాలేదా—? ఏంచేస్తున్నట్టు ఇంతసేపు—? ఈ కూరలో ఇంతకారం పోసేరేం—? పచ్చడిలో ఉప్పు లేదేం—?" అని నానా కేకలు వేసి హంగమా చేస్తారు. ఆఫీసులకు పోయి పిల్లి కూనల్లా ఆఫీసరు అడుగులకు మడుగు లొత్తుతారు. ఇదే కదా నేటి తీరు. కాబట్టి ఎవరైనా "స్త్రీ స్వాతంత్ర్యం" గురించి చర్చించ దలంచుకొంటే వారికి నా సలహా ఒక్కటే—ఇంట గెలచి రచ్చ గెలవమని మీ ఇంట్లో మీ ఆడవారిని గౌరవించండి. ఆడవాళ్ళుగా చూడండి ఆఫీసులలో మీ ఆత్మవిశ్వాశాన్ని చంపుకోకుండా మెల గండి. అప్పుడే ఏ ప్రయత్నం లేకుండా "స్త్రీ"కి గౌరవ స్థానం లభిస్తుంది. "స్త్రీ" స్వాతంత్ర్య సమస్య ఉండనే ఉండదు. అంతవరకు ఈ చర్చలు కేవలం చర్చలకొరకే మరేలాభం ఉండదు. అని "వెంకట్రావు" పదిహేను నిముషాలు వేదికనుండి "స్త్రీ"కి స్వాతంత్ర్యం అవస రమా లేదా అన్న అంశముపై మొగమాటం లేకుండా జంకులేకుండా మాట్లాడాడు. ఆనాటి డిబేటుకు కాలేజి విద్యార్థి బృందమంతా హాజరు అయింది. చాలామందికి 'వెంకట్రావ్' సలహా నచ్చలేదు. ఎవరూ అతడు ఉపన్య సిస్తూ ఉండగా చప్పట్లు కొట్టలేదు భళీ అనలేదు.

"వెంకట్రావు" బి. ఎ. ఫైనలు తరగతి విద్యార్థి మితభాషి కాలేజి విద్యార్థి యూనియన్‌కు ముఖ్య కార్య కర్త. మంచి వ్యాసకర్త, విద్యార్థుల సమస్యలు, సమాజ సఖ్యతను గూర్చి అనేక వ్యాసాలు వ్రాసాడు. "వెంక ట్రావ్" ఉపన్యాసంతో ఏకీభవించని విద్యార్థిని లేదు. అందరు లోలోన మెచ్చుకున్నారు. అందులో ముఖ్యంగా "లక్ష్మి, సరస్వతులు" వాళ్ళిద్దరు ఇంటరు సీనియర్ చదువుతున్నారు. "వెంకట్రావు" వ్యాసాల్ని, ఉపన్యా సాల్ని, యూనియన్ వ్యవహారాల్ని 'లక్ష్మి, సరస్వతులు' మెచ్చుకొని లోలోన అభివందనలు తెలిపినట్లు మరెవ్వరు చెయ్యలేరుకూడా—!

'వెంకట్రావు' చూడడానికి పొడగరి, స్ఫురదూపి అని అతని కళ్ళే చెపుతాయి. అతని ముక్కు అందం చూసి మగవాళ్ళే చాలామంది అతని ముఖాన్ని పదేపదే చూడా లని మనస్సులో ఉబలాటపడడం సహజం. కాని అతడు మితభాషి కావటంవలన ఎవరితోను వ్యర్థ ప్రసంగ[illegible] చేయడు. కాని వాటిలో బోక్యం కలిగించుకోడు. ఎం[illegible] పలుకుబడి కలవాడో అంత నిరాడంబరుడు.

వారం క్రితమే అలహాబాద్ నుండి తిరిగి వచ్చాడు. కాలేజికి గౌరవప్రతిష్టలు వెంట తీసుకు వచ్చాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయ పేరును నిలబెట్టాడు. అంతర భారత విశ్వవిద్యాలయ వాక్పటిమ పోటీలో ప్రథమ బహుమతి పొంది యావత్తు దేశంలో మొనగాడు అనిపించు కున్నాడు.

## 2

'లక్ష్మి, సరస్వతులు' స్నేహితులు. ఇరుగు పొరుగు నేస్తాలు కూడా—! ఆ వీధిలోనే ఒక మేడమీద లాడ్జిలో ఉంటున్నాడు 'వెంకట్రావ్'. ఆ మేడ కిటికీ లక్ష్మి, సరస్వతుల ఇళ్ళ గుమ్మాలకు అద్దంలాగ కనిపిస్తుం టుంది. అందుచేత వాళ్ళిద్దరు ఒకరితో ఒకరు ఖాతాకాని యింటిగుమ్మాలపై సాగించడం తప్పని సరిగా అలవాటు చేసుకున్నారు.

"ఆడది" అనే సాంఘిక నాటకాన్ని "వెంకట్రావ్" రచిస్తే దాన్ని కాలేజిలో స్టేజి చేసారు విద్యార్థులు. అబలల హృదయాన్ని కలసివేసి ప్రపంచ సమాజం యొక్క సానుభూతిని పొందగలిగిన ఆరచన ముఖ్యంగా లక్ష్మి, సరస్వతులను సమ్మోహితులను చేసింది.

ఒకరికి తెలియకుండా మరొకరు 'వెంకట్రావు' పరిచ యాన్ని పొందగలిగేటట్లు విశ్వప్రయత్నాలు చేస్తున్నారే గాని అవేమి వెంకట్రావు దృష్టికి ఆకర్షించలేకపోయాయి.

కాలం వ్యర్థమౌతున్నకొలది వారిప్రయత్నాలు బలీయమై పెరుగుతున్నాయి.

కాలేజి యూనియన్ ఎన్నికలు వచ్చాయి తిరిగి 'వెంకట్రావ్' పోటీ లేకుండా నెగ్గాడు. ఇదే అదను అనుకొని లక్ష్మి, సరస్వతులు విడివిడిగా అతనిని కలుసుకొని యూనియన్ కార్యకర్తలు కావడానికి కుతూహలం చూపి అందుకు సహాయం చేయమని కోరారు. లక్ష్మి, సరస్వతులు పోటీకి నిలబడ్డారు. ఎన్నిక అయింది, "లక్ష్మి" ఓడిపోయింది. "సరస్వతి" గెలిచింది. తన ఓటమికి "లక్ష్మి" క్రుంగిపోయింది. అందుకు వెంకట్రావ్ కొంతవరకు కారకుడని తన మనస్సు చెప్పక పోలేదు.

"సరస్వతి" ఆర్ట్సు విద్యార్థిని. "లక్ష్మి" సైన్సు విద్యార్థిని. "వెంకట్రావ్" ఆర్ట్సు యూనియన్ అధ్యక్షుడు. కాబట్టి అతని సహాయం లేనిదే "సరస్వతి" ఎలా గెలవగలదు——?

అసహాయంవలననే తన గెలుపు పోయిందని 'లక్ష్మి' నిర్ధారణ కొచ్చింది.

పూర్వం కంటె "లక్ష్మి" యిప్పుడు మరీ తీవ్రంగా "వెంకట్రావ్" పరిచయాన్ని పొందటానికి గట్టి ప్రయత్నం చేయడం ప్రారంభించింది. ఎన్నికలలో సహాయం చేయలేదని కాదు. సహాయం పొందిన సరస్వతి అహంభావంపై దెబ్బ తీయడానికి——! పూర్వం లాగ లక్ష్మి, సరస్వతులు తిరగడం మానివేశారు. కలసి కాలేజకికూడా వెళ్ళడం లేదు. ఎవరి గుమ్మం వారిది——! ఎవరి ప్రయత్నం వారిది——!

"సెలవుల్లో వెంకట్రావ్ స్వగ్రామం వెళ్ళాడు. మాటల సందర్భంలో తండ్రి చెప్పాడు తనతో పనిచేసి రిటైర్డు అయిన అసిస్టెంట్ ఇంజనీర్ విశాఖపట్నంలో ఉన్నాడు ఒకసారి అతనిని కలుసుకోవాలని కుతూహలం. పేరు 'మధుసూదనరావు' అని చెప్పగానే 'వెంకట్రావ్' జవాబు ఇచ్చాడు. అతడు తన లాడ్జీ ఉన్న వీధిలోనే ఉంటున్నాడని అదీగాక ఆయన అమ్మాయి తన కాలేజిలో ఇంటర్ సీనియర్ చదువుతున్నదనికూడ చెప్పాడు. అట్లా అయితే వారింటికి వెళ్ళి క్షేమాన్ని కనుక్కోమనిని తన సంగతులు కూడ చెప్పి పరిచయం చేసుకోమని తండ్రి హితవు చెప్పాడు.

'వెంకట్రావు'——తండ్రి——మదుసూదనరావు ఇద్దరూ అసిస్టెంటు ఇంజనేర్లుగా యిటీవల పించను పుచ్చుకున్నారు. పదేళ్ళక్రితం అన్నదమ్ముల్లా ఉద్యోగ కాలాన్ని గడిపేరు రెండు సంసారాలు. ఒకే సంసారంలాగ అతుక్కుపోయాయి. కాని 'వెంకట్రావు' 'మధుసూదనరావు' గారి పుత్రిక 'లక్ష్మి' అప్పటికి చాలా చిన్నవాళ్లు. అదీకాక 'వెంకట్రావు' చిన్నప్పటినుండి వాళ్ళ తాతగారి ఇంట్లో పెరిగి పెద్దవాడు అయ్యాడు.

## 3

తండ్రిని ఎవరో పిలుస్తున్నారని చదువుతున్న పుస్త



మీ ఆభరణాలను
జ్యోతి, సన్ బ్రాండ్, & అప్పోలో స్టార్
వజ్రములతోనే. అలంకరించండి.
వివరములకు
అలగి మనవాలన్ శెట్టి
తపాలా పెట్టె నెం: 411. ::: తిరుచిరాపల్లి-8.

కం ప్రక్కకు పెట్టి బయటకు వచ్చి గదమాయించినట్లు "ఎవరది—?" అని అడిగింది.

గుమ్మంలో ఉన్న వ్యక్తిని చూసి ఆశ్చర్య పోయింది నోట మాటరారేక పోయింది అనుకోకుండా తడబడి అడుగులు వెనక్కి వేయ పోయాయి అప్రయత్నంగా పైట సర్దుకొని తలదించుకుంది.

"నాన్నగారు....యి.....యిప్పు.....డే....," "లక్ష్మి" జవాబు ముగించకుండానే "వెంకట్రావే....అడ్డు తగలి "సరేపోనీ తరువాత వస్తాను: నాపేరు వెంకట్రావు" జోగారావుగారి అబ్బాయి వచ్చాడని నాన్నగారితో చెప్పండి, అని తిరిగి జవాబు కోసం ఎదురు చూడ కుండా వెనక్కి వెళ్ళి పోయాడు. వెళ్ళి పోనత్ను అతనిని చూస్తూ "లక్ష్మి" చాలాసే ఆలాగే ఉండి పోయింది. అగస్మాతుగా "వెంకట్రావ్" రావడానికి కారణం ఊహించ లేక పోయింది: నాన్నగారితో ఏం పని ఉంటుంది—? పోనీ వచ్చిన అధితిని కూర్చోమని అయినా చెప్పలేదు. పరిచయం చేసుకోడానికి మంచి అవకాశన్ని జారవిడుచు కున్నాను కదా అని విచా రించింది.

"వెంట్రావ్" లక్ష్మి ఇంటికి రావడం గుమ్మం వద్ద ఇద్దరూ సంభాషించడం సరస్వతి చూసింది. "సరస్వతి" చూస్తూ ఉన్నట్లు "లక్ష్మి" తరువాత గమనించింది. విజయ గర్వమా అన్నట్లు వయ్యారంగా చీర సర్దుకొని "లక్ష్మి" దురుసుగా ఇంట్లోకి పోతూ ధబాలున తలుపు వేసుకుంది. ఆ వీదంగా అయితే సరస్వతి గర్వం అణిగి పోతుందని అంచానా:

## 4

నాన్నగారు మీ కోసం ఈ వీదిలో ఆల్లా ఎర్ర మేడ మీద లాడ్జిలో ఉంటున్న అబ్బాయి వచ్చాడు తండ్రి రావడంతోనే చెప్పింది.

"ఎవరు—ఏ అబ్బాయి—?" కోట విప్పతూ అడి గేడు "అతనే మాకాలేజిలో బి. ఎ. చదువు చున్నాడు వాళ్ళ నాన్నగారి పేరు జోగారావుగారట" తండ్రి పేరు


దక్షిణ ఇండియాలో మొట్టమొదటిది

డి. డి. టి. మైకోసెన్ (BHC)

మైకోసెన్ (LINDANE) టాక్సెఫెన్, ఆల్డ్రిన్, క్లోర్డేన్, ఎన్డ్రిన్ మొదలగు వాటితో తయారు కాబడిన క్రిమి కీటకాదులను నివారించుటకు మందులు.

సల్ఫరు, కాపరుతో తయారుచేసిన ఫంగస్సు రోగములను నివారించుటకు మందులు. శాస్త్రీయముగ చిత్తూరు జిల్లాలోని కుప్పంలోను, మద్రాసులోను మా ఫ్యాక్టరీలలో తయారుచేయబడి సప్లయి చేయుచున్నాము.

వివరాలకు వ్రాయండి:

మైసూర్ ఇన్సెక్టిసైడ్సు కంపెనీ


31-ఎ, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-1

చెప్పి మీతో కలుసుకోడానికి వచ్చానని తిరిగివస్తానని చెప్పమన్నాడు.

"ఓ....జోగారావుగారి అబ్బాయా....!

"ఏం లక్ష్మి" బళ్ళారిలో మన పొరుగున ఉన్న జోగారావుగారు తెలియదూ....? ఎప్పుడూ వారింట్లో ఉండేదానివి "జోగారావు" ని చాన్నాన్న అంటూ ముద్దుగా వారి ఇంట్లో తిరుగుతుండే దానివి జోగారావు "భార్య. విశాలక్ష్మి" నీవంటే ఎంతో ప్రేమ మీ అమ్మ చనిపోయిన దగ్గరనుండి చిన్నప్పుడు నిన్ను ఆమె దగ్గర పెట్టుకొని పెంచింది ఒకనాడు నిన్ను దత్తతు చేసుకుంటాను ఇచ్చేయమని కూడ అడిగింది నీవంటే ఆవిడికి ప్రాణం. వెంకట్రావు వీదిలో నుంచి అప్పుడే కేకలు వేసాడు, మదుసూదనరావు వెళ్ళి కరచాలనం చేసి అతనిని లోనకి తీసుకు వచ్చి "లక్ష్మి" కి పరిచయం చేసాడు.


శ్రీ క్రిష్ణాపుష్కర సందర్భమున "సారథి" వారు హృదయ పూర్వకమైన అభినందనలుతో మీకు దిగువ బహుమతులు ఇస్తున్నారు.




ఆణ్ బత్తి కొనేవారికి దిగువ బహుమతులు యివ్వబడును.

| | మొత్తము | బహుమతి | బహుమతి సుమారు విలువ |
|---|---|---|---|
| 1. | 1200 డజన్ల అన్ బత్తి ఆర్డరుకు | ఇనుప పెట్టె | రు. 300/- |
| 2. | 300 డజన్ల అన్ బత్తి ఆర్డరుకు | గోద్రెజ్ స్టీల్ బీరువా | రు. 200/- |
| 3. | 500 డజన్ల అన్ బత్తి ఆర్డరుకు | టేబిల్ పంకా | రు. 125/- |
| 4. | 200 డజన్ల అన్ బత్తి ఆర్డరుకు | ఇనుప నగదు పెట్టె | రు. 50/- |
| 5. | 60 డజన్ల అన్ బత్తి ఆర్డరుకు | అలారం టైంపీసు (జర్మన్) | రు. 15/- |

—: వివరములకు :—

సారథి పెర్ఫ్యూమరీ వర్క్స్, బెంగళూరు-2.

మా "తులసి" స్పెషల్ అంబర్ బత్తిని

ఒక తూరి వాడిచూడండి !!

కావలసినవారికి పుచితంగా సాంపిల్ పంపబడును.

"ఇదిగోనయ్యా మీచెల్లెలు "లక్ష్మి" నీవు మీ తాత గారి ఇంట్లో ఉంటూన్నప్పుడు "లక్ష్మి" మీ అమ్మ గారి వద్ద మాతృత్వాన్ని పొందించి. అని మధుసూదన రావు సంతోషాన్ని పట్టలేక "లక్ష్మి" తల నిమురుతూ చెప్పాడు.

"ఓహో! అలాగా 'లక్ష్మి' లాంటి చెల్లెయిన్నందుకు నిజంగా నేను గర్వించ వల్సిందే "వెంకట్రావు" పలుకులు "లక్ష్మి" కి సహించలేదు. దేనికోసమో ఆమె బాధ పడ్డది. పరిచయం చేయించిన తండ్రిమీదకూడ కోపం వచ్చింది కాని ఏం చేస్తుంది—!

"ఏం చెల్లాయ్! మొన్నడి బేటులో నీవు పాల్గొనలేదేం—? వెంకట్రావు ప్రశ్న "లక్ష్మి" కి మరీ బాధ పెట్టింది. లక్ష్మి జవాబు చెప్పకుండానే బాధ బయటకు కనబడ నీయకుండా తలదించుకుంది.

"లక్ష్మి" పైకి మాత్రం ఫస్టు లోపల అంతా సిగ్గే— ఏం అమ్మా....?"

"పోదూ మీరెప్పుడూ యింతే! అంటూ లోనకి వెళ్ళిపోయింది. ఇద్దరూ నవ్వుకున్నారు "లక్ష్మి" కాఫీ తెచ్చి పెట్టింది అందరూ కాఫీలు పూర్తి చేసారు. దగ్గరలోనే ఉన్నావు, అప్పుడప్పుడూ వస్తూ ఉండు మేము పరాయి వాళ్ళముకాములే అని మధుసూదనరావు "వెంకట్రావుని" సాగనంపుతూ అన్నాడు.

"అబ్బే నాకట్లా బేదంలేదండి తప్పక వస్తూంటాను మరి వెళ్లొస్తా. నమస్కారం అని వెంకట్రావు" వెళ్ళిపోయాడు.

5

"పాపం సరస్వతి, లక్ష్మి మీద యీర్ష్య కొత్తగా

ఆకర్షణీయమైన చేనేత దుస్తులు!!




దయచేయండి

జయ గోకుల విలాస్

ప్రొప్రైటరు: పి. ఆర్. పసువయ్య శెట్టియార్

చేనేత గుడ్డలు తయారు చేయువారు.

వొరియూరు - తిరుచి-3

ఫోను : 673

అన్ని రకాలకు పేరొందిన సంస్థ.

* అధునాతన డిజైనులు * ఆకర్షణీయ తయారింపు
* గట్టిఛాయ * మనోరంజనమైనవి

రోయాన్ చీరెలు మా ప్రత్యేకత.

మద్రాసు గవర్నమెంటువారిచే 2వ బహుమానము ఇవ్వబడినది.


పుట్టిందేగానీ అనుకున్నంతగా "లక్ష్మి" వెంకట్రావు, ను ఆకర్షించ లేక పోయింది, "వెంకట్రావు" తనను చెల్లాయ్ అని పిలవడంతో ఆ బావం ఆయనతో కుదరడంతో "లక్ష్మి" కి సరస్వతి పై కోపం అధికమయింది. ఆమె వలనే తనను చెల్లెలుగా బావించవలసి వచ్చిందనే నిర్ధారణ కొచ్చింది.

ఇప్పుడు లక్ష్మి సరస్వతులు ఎడముఖం, పెడముఖంగా ప్రవర్తిస్తున్నారు. ఒకరిపై మరొకరికి కోపం. తోటి విద్యార్థినీలుతో ఒకరిగురించి మరొకరు నిలాప నిందలు ప్రచారం చేయటం ప్రారంభించారు. 'వెంకట్రావు'ని కాజేద్దామని 'లక్ష్మి' ఎత్తువేసి తండ్రిద్వారా అవకాశాన్ని పొందిందని 'సరస్వతి' అనుమానం. తనకు కాకుండా మొదటిలోనే కాజేసిందని 'లక్ష్మి' అనుమానం ఆవిధంగా అనుమానాలకు పలువులు అల్లి ప్రచారం చేయడంతో కాలేజిలో 'వెంకట్రావు' తల ఎత్తుకొని తిరగలేని పరిస్థితికి వచ్చింది. లక్ష్మి సరస్వతుల మనస్పర్ధనలువల్ల కాలేజి విద్యార్థిని బృందముల్లో రెండు పార్టీలు తయారు అయినాయి. ఆ అవకాశాన్ని తీసుకొని విద్యార్థులు వేళాకోళానికి వెక్కిరింతలకు అంతులేకపోయింది.

ఇరుగు పొరుగు ఇళ్ళు అయినా లక్ష్మి సరస్వతుల సంసారాలు కలహాలకు దారి తీయకపోలేదు. ఎల్లప్పుడు ఎదో చిలిపికజ్జా, పెరిగి పెద్దదయి, మగవాళ్ళవరకు వెళ్ళడం పరిపాటి అయింది.

పరీక్షలు అయిపోయాయి. వెంకట్రావు స్వగ్రామం వెళ్ళిపోయాడు. ఫలితాలు వచ్చాయి. లక్ష్మి సరస్వతులు ఒకపార్టు అయినా ప్యాసు కాలేదు. కాని ఫలితాలు వచ్చిన రోజునే లక్ష్మి, సరస్వతులతు శుభలేక వచ్చింది.


'వెంకట్రావు' పెళ్ళి శుభలేక అది. వధువు వాళ్ళ కాలేజి అమ్మాయి 'సుశీల' లక్ష్మి, సరస్వతులు నిశ్చేష్టులైపోయారు. తిరిగి వారిద్దరూ స్నేహితులు అవ్వడానికి అట్టేకాలం పట్టలేదు.


Tel: GEARWHEEL

Specialised in:

Steel Trussues, Stanchions, Transmission Towers, Factory Chimneys, Paddy Boilers, Rolling Shutters, fabricated Doors, Windows, Designed Grills Gates, Collapsible Gate Etc. Etc.




మా ప్రత్యేకములు :

ఉక్కు ట్రస్సులు, స్టాన్షియన్లు, ట్రాన్స్‌మిషన్ టవర్లు, ఫ్యాక్టరీ చిమ్నీలు, ధాన్యపు బాయిలర్లు, రోలింగ్ షట్టర్లు, ఫాబ్రికేటెడ్ తలుపులు, కిటికీలు డిజైన్డ్ గ్రిల్స్, గేట్లు, కొలాప్సిబిల్ గేట్లు మొదలగునవి.

*Proprietors:* R. KONDASAMYNAIDU & Br.